### 22 నుంచి వెంకటాపురం శ్రీబాలాజీ ఆలయ బ్రహ్మోత్సవాలు

ఘట్‌కేసర్, మే 17 : వెంకటాపురంలో వెలసిన శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ తెలిపారు. 22 బుధవారం సామూహిక పారాయణం, అంకురార్పణ, 23 గురువారం స్వామి వారి కల్యాణం, సాయంత్రం హనుమంత సేవ, 24 శుక్రవారం గరుడ సేవ, 25 శనివారం రథోత్సవం, శేషవాహన సేవ, 26 ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

### నేడు శ్రీమాతా నిమిషాంబికాదేవి అవతరణ దినోత్సవం

బోడుప్పల్, మే17 : మాతా నిమిషాంబికా దేవి అవతరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహిస్తున్న నేపథ్యంలో భక్తులను ఆహ్వానిస్తున్నట్లు మాతా నిమిషాంబికా దేవి ట్రస్ట్ సభ్యులు కె.శ్రీనివాస్‌రావు తెలిపారు. శనివారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనం అనంతరం పంచామృత, సుగంధద్రవ్యాలతో అభిషేకం, విశేషాలంకరణ పంచ హారతి, నీరాజనం, ఆశీర్వచనం క్రతువులు జరుగుతాయని తెలిపారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్,మే 17 : ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. ప్రజలు, యువకులు, బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఆయన కార్యాలయంలో కృష్ణను కలిసి సమస్యలు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.

# వరదముంపు రాకుండా చర్యలు



మల్కాజిగిరి : బాలసరస్వతి నగర్ కాలనీలో డ్రైనేజీ కవర్లను తెరచి పూడిక తీయిస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్



చిలుకానగర్‌లో పనులు పరిశీలిస్తున్న చిలుకానగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

మల్కాజిగిరి, మే 17 : వరద ముంపు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ అన్నారు. శుక్రవారం బాలసరస్వతినగర్ కాలనీలో నిలిచిన నీటిని సత్వర చర్యలు చేపట్టి తొలగించారు. డ్రైనేజీ కవర్ తెరచి పూడిక తీయడంతో పాటు మోటర్ వాహనంతో డ్రైన్లను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్ గౌడ్ మాట్లాడుతూ.. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు బాలసరస్వతినగర్ కాలనీ నుంచి పారుతున్న నీటితో డ్రైన్ నాలా రిటైనింగ్ వాల్ కూలి ఒదన్నారు. వెంటనే స్పందించిన నాయకులు నీరుతో పాటు డ్రైనేజీ నీరు కాలనీలోకి రాకుండా చర్యలు తీసుకున్నామని, డ్రైనేజీ కవర్లను తెరచి పూడికను తీయించామని తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్, నీలం సతీశ్ పాల్గొన్నారు.

#### యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

ఉప్పల్, మే 17 : అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని చిలుకానగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని సాయిరాంనగర్, గణేష్‌నగర్ కాలనీలో శుక్రవారం సీవరేజీ పైపులైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఎన్నికల కారణంగా ఆలస్యమైన పనులను సత్వరం పూర్తిచేయాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా చూడాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, సదానందచారి, రాజమౌళి, శ్యామ్, బాలు, కాలనీప్రతినిధులు వెంకటేశ్వర్లు గుప్తా, సీతారామచారి, అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, నరసింహ, యాదయ్య, బుచ్చిరెడ్డి, జగదీశ్, సుధాకర్‌రెడ్డి, ఇందిర, పుష్ప, పద్మ, రమ్య పాల్గొన్నారు.

#### నిధులు కేటాయించి పనులు చేపడుతాం

చర్లపల్లి, మే 17 : చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. చర్లపల్లిలో శుక్రవారం కార్పొరేటర్ పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, సానెం రాజు గౌడ్, సదానంద్, గోపి, పాండు, పెంటేశ్, ముత్యాలు, బాబు, వెంకట్‌రెడ్డి, గోవింద్ రాజు, కరుణాకర్, విజయ్, పుష్పలత, రమ, సంధ్య, మున్ని పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, మే 17 : మరమ్మతుల కారణంగా శనివారం ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ రాఘవేంద్రనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 6 : 30 నుంచి ఉదయం 7 గంటల వరకు విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని బీరప్పగడ్డ, ప్రశాంతినగర్, బ్యాంక్‌కాలనీ, ధర్మపురి కాలనీ, సాయిరాం నగర్, రాఘవేంద్ర కాలనీ, అన్నపూర్ణకాలనీ, శ్రీగిరి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నామని ఏఈ నిఖిల్ తెలిపారు. 11 కేవీ కూరగాయల మార్కెట్ ఫీడర్ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఏరియా, హనుమసాయికాలనీ, గాంధీ విగ్రహం లేన్, సౌత్ ఇండియా షాపింగ్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి 7:30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. 11 కేవీ వెంకటేశ్వర ఆలయ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీ, సెవెన్‌హిల్స్ కాలనీ, పద్మావతి కాలనీలో ఉదయం 7 నుంచి 7 : 30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. 11 కేవీ శ్రీనివాసపురం ఫీడర్ పరిధిలోని శ్రీనివాసపురం, కామాక్షిపురం, యాదయ్య హోటల్, వెంకట్‌రెడ్డినగర్, వాసవినగర్ ప్రాంతాల్లో ఉదయం 7:30 నుంచి 8 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు రామంతాపూర్ ఏఈ రాములు తెలిపారు.

మల్కాజిగిరి, మే 17: అల్వాల్, మచ్చ బొల్లారం, భూదేవినగర్, ఆర్‌పీ నిలయం సబ్ స్టేషన్లు 11 కేవీ ఫీడర్‌కు మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ ఉండదని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి 6 : 30 గంటల వరకు రిట్రిట్ కాలనీ, భవాని నగర్, వీబీఆర్ గార్డన్స్. మచ్చ బొల్లారం, భూదేవినగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 6 :30 నుంచి 7 గంటల వరకు ఆర్‌కే హోమ్స్, రుక్మిణి ఎన్‌క్లేవ్, సుందరమ్మ కాలనీ, శాంతినికేతన్ ఎన్‌క్లేవ్, రైల్వే కాలనీ, గ్రీన్‌ఫీల్డ్ కాలనీ, ముత్తంరెడ్డి నగర్, శివానగర్, టెలికాం కాలనీ, సన్‌రైజ్ ఎన్‌క్లేవ్, హేమానగర్, పద్మావతికాలనీ, కానాజీగూడ. అల్వాల్, ఆర్‌పీ నిలయం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 7 నుంచి 7 : 30 వరకు వెంకటాపు రం, భాటియా బేకరీ, వెంకటరావుపేట్, రాజ్‌గోపాల్‌నగర్, మాధవినగర్, హెచ్‌ఎంటీ ఆఫీసర్స్ కాలనీ, పంచశీల కాలనీ. మచ్చ బొల్లారం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 7: 30 నుంచి 8 గంటల వరకు సాయిరెడ్డి నగర్, శ్రీసాయి కాలనీ, చేతన్ హూసింగ్ కాలనీ, కావేరి ఎన్‌క్లేవ్, స్నేహకాలనీ. మచ్చ బొల్లారం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 8 : 30గంటల వరకు అయ్యప్పనగర్, హెచ్‌ఎంఆర్ కాలనీ, ఎరుకల బస్తీ, ధర్మరెడ్డి కాలనీ, లప్పం గోడాన్స్, ఎంఈఎస్ కాలనీ, ఆశాజ్యోతి కాలనీ, గోపాల్‌నగర్. అల్వాల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 నుంచి 9 గంటల వరకు భూపతిరావునగర్, శక్తి గణేశ్ నగర్, అల్వాల్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

## మట్టి తరలిస్తున్న వాహనదారులకు జరిమానా

శామీర్‌పేట, మే 17 : మట్టిని తరలిస్తున్న రెండు వాహనాల యజమానులకు రెవెన్యూ అధికారులు జరిమానా విధించారు. మూడు చింతలపల్లి మండలంలో అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. ఆ వాహనాల యజమానులకు అధికారులు జరిమానా విధించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా మట్టి రవాణా అడ్డుకట్టకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.

## దాయరకుంట చెరువులో.. గుర్రపు డెక్కను తొలగించాలి

మేడ్చల్ కలెక్టరేట్, మే 17 : నాగారం మున్సిపాలిటీ 20వ వార్డులో ఉన్న దాయరకుంట చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని 18, 19, 20 వార్డుల కౌన్సిలర్లు సుమిత్రాసురేశ్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, పంగ హరిబాబు కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. దత్తాత్రేయ, శివశక్తి, బీఎంఆర్, అరవిందనగర్ కాలనీ, మనీ ఎన్‌క్లేవ్ ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న కౌన్సిలర్లు

## వరల్డ్ హైపర్ టెన్షన్ డే

వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా టీఎక్స్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో వైద్యులు శుక్రవారం అవగాహన కల్పించారు. పలు ప్రాంతాల్లో 3కే వాక్‌థాన్ నిర్వహించారు. రక్తపోటు సంబంధిత, అనారోగ్య సమస్యలపై నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ శరత్‌చంద్ర, డా.సుమీత్, డా.దీపక్, డా.శశి. డా.పృథ్వీ, డా.అవినాష్, డా.సోహైల్, డా.చంద్రకాంత్, డైరెక్టర్లు డా.కీర్తికర్ రెడ్డి, డా.దీపక్‌రాజు, రవీంద్రరామిరెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యులు నవ్య, సీఓఓ శ్రీకాంత్ వొడ్నాల పాల్గొన్నారు.

- ఉప్పల్




## ట్రిపుల్ జంప్‌లో అనూషకు బంగారు పతకం



భువనేశ్వర్ వేదికగా జరుగుతున్న 27వ సీనియర్ ఫెడరేషన్ కప్ టోర్నమెంట్‌లో తెలంగాణకు చెందిన అనూష ట్రిపుల్ జంప్‌లో గోల్డ్ పథకం, 200 మీటర్లలో ఎన్.శ్రీనివాస్ సిల్వర్‌తో మెరిశారు. ట్రిపుల్ జంప్‌లో బంగారు పథకంతో మొదటిస్థానం, 200 మీటర్ల రేసులో వెండి పథకంతో రెండో స్థానంలో నిలిచారు. వారిని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపూరి రమేశ్ అభినందించారు. ఫెడరేషన్ కప్ సీనియర్ టోర్నీలో పథకాలు సాధించడం గర్వంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

- నేరేడ్‌మెట్

## మైనార్టీ స్కూల్, కాలేజీల్లో అడ్మిషన్లు

ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నాయి. మల్కాజిగిరి సర్కిల్ ప్రశాంత్‌నగర్‌లోని రెడిసెన్సియల్ స్కూల్, కాలేజీల్లో ముస్లిం మైనార్టీ బాలురు, బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. 5 నుంచి 8 తరగతి వరకు, ఇంటర్ ఫస్ట్‌ఇయర్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రశాంత్ నగర్‌లోని రెసిడెన్సియల్ స్కూల్, కాలేజీలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.



- మల్కాజిగిరి



చర్లపల్లి బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను శుక్రవారం కలిశారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను రిష్కరించడంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఈటల అన్నారు. అనంతరం ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నాథం, జిల్లా నాయకులు కొమ్ము నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌గౌడ్, కాసుల సురేందర్‌గౌడ్, చల్లా ప్రభాకర్, తాళ్ల ఆనంద్‌గౌడ్, నాగమణి, రాజేశ్, శంకర్, మహిపాల్‌రెడ్డి, సహదేవ్‌గౌడ్, రాంబాబు, నందు పాల్గొన్నారు.

- చర్లపల్లి

మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను నాచారానికి చెందిన బీజేపీ నాయకులు కలిసి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పోతగాని గోపాల్‌గౌడ్, పద్మారెడ్డి, ప్రకాశ్ పాల్గొన్నారు.

- ఉప్పల్




### అధ్యాపకులను బదిలీ చేయాలని వినతి



విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు వినతి పత్రం అందజేస్తున్న అధ్యాపకులు

నేరేడ్‌మెట్, మే 17 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులను బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఈ.బ్రిజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఐదేండ్ల నుంచి బదిలీలు జరుగలేదని ప్ర స్తుతం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ తీసుకొని బదిలీలను వెంటనే కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కలిసిన వారిలో మహేశ్వర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమేశ్, అధ్యాపకులు డాక్టర్ బండి రాజు ఉన్నారు.

### సమస్యల పరిష్కారానికి.. ప్రజాదర్బార్



ప్రజాసమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన నివాసంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. కాలనీల ప్రజలు హాజరై సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి పరిష్కార చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు.

- ఉప్పల్

## వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

మల్లాపూర్, మే 17 : వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాన్ని కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ చౌరస్తాలోని స్వామివారి విగ్రహం వద్ద నిర్వహించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి స్వామివారి విగ్రహానికి పూలమాల వేసి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. బ్రహ్మంగారి ఆలయం వద్ద భక్తులకోసం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మల్లికార్జునచారి, ప్రధాన కార్యదర్శి సమ్మని మురళీచారి, శ్యామ్‌సుందర్, చైర్మన్ కె. లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షుడు శ్రీనివాసాచారి, సలహాదారులు పూసాల బ్రహ్మాచారి, పొలాస రమేశ్, ఉపాధ్యక్షుడు మునిగంటి రాంప్రదీప్, సత్యనారాయణ చారి, సద్గుణచారి, వెంకటాద్రి పాల్గొన్నారు.

ఉప్పల్, మే 17 : హబ్సిగూడ డివిజన్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధానోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రామంతాపూర్ ఇన్‌చార్జి జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు ఆహ్వానించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి సంఘం సభ్యులు



వెంకట్‌రెడ్డినగర్‌లో ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

## ఆరోగ్యకరమైన ఆహారంతో రక్తపోటు నియంత్రణ

కేపీహెచ్‌బీ కాలనీ, మే 17 : అధిక రక్తపోటుతో గుండె సంబంధిత (హార్ట్‌ఎటాక్) వ్యాధులు వస్తాయని, శారీరక శ్రమ, ఆరోగ్యకమైన ఆహారం, వ్యసనాలకు దూరంగా ఉండటం వల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చని బస్తీ దవాఖాన డాక్టర్ వై.లతాదేవి అన్నారు. శుక్రవారం 'వరల్డ్ హైపర్‌టెన్షన్ డే' సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని బస్తీ దవాఖానలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడతూ.. వంశపారంపర్యంగా, అతీగా ఆల్కాహాల్, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అధిక రక్తపోటుకు దారి తీస్తుందన్నారు. రక్తపోటు సమస్యను ముందస్తుగా గుర్తించి సకాలంలో వైద్యసేవలు పొందాలని కోరారు. బస్తీ దవాఖానలో ఉచితంగా బీపీ, షుగర్, క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ స్కీమ్‌లో భాగంగా ఆభా ఐడిని క్రియేట్ చేసి కార్డును ఇవ్వడం జరుతుందని, ఈ కార్డుతో పలు వైద్య సేవలను పొందవచ్చన్నారు. టెలి కన్సల్టేషన్ సేవల్లో భాగంగా.. 14416 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదిస్తే మానసికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.



కేపీహెచ్‌బీకాలనీ 4వ ఫేజ్ బస్తీ దవాఖానలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లతాదేవి

## పురస్కారం మరింత బాధ్యత పెంచింది

సామాజిక సేవా కార్యకర్త కల్లేపల్లి రాజు నేతకి డాక్టర్ చిక్కా దేవదాసు ప్రతిభా పురస్కారం 2024 అవార్డు లభించింది. చేనేత వర్గాల వారికి గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి ప్రధాన కార్యదర్శిగా అందజేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తి చి ఆయనకు చిక్కా దేవదాసు జన్మ దినోత్సవం సందర్భంగా పురస్కారం అంద జేశారు. నగరంలోని త్యాగరాయగాన సభలో కళా నిలయం సాంస్కృతిక సంస్థ ఓంకార సత్సంగం ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ,మాజీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుంకరి సత్య నారాయణ, చిక్కా రామదాసు ,టీఎస్ఆర్జేసీ పూర్వ ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు చేతుల మీదుగా రాజు అవార్డు అందుకున్నారు. రాజు నేత మాట్లాడుతూ.. పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు.

- సికింద్రాబాద్



### మానసిక ఆందోళనకు గురై..



వెంకటరమణ (ఫైల్)

చర్లపల్లి, మే 17 : మానసిక ఆందోళనకు గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్ద చర్లపల్లికి చెందిన లక్ష్మీనారాయణ తన కుటుంబసభ్యులతో నివాసముంటున్నాడు. ఆయన కుమారుడు వెంకటరమణ (20) ఇంటర్ ఫెయిల్ అయి ఇంటి వద్ద ఉంటున్నాడు. గురువారం సాయంత్రం మానసిక ఆందోళనకు గురైన అతడు ఇంట్లో చీరతో ఉరి వేసుకున్నాడు. కుటుంబసభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వైద్యశాలకు తరలించగా.. అప్పటికే వెంకటరమణ మృతి చెందిన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that my Client Mrs. B. Madhavi, W/o. Mr. Yannam Ramesh, R/o. #1-5-150/13, Anjanapuri Colony, near Select Talkies, Macha Bollaram, Medchal-Malkajgiri District, is the owner of the Residential Plot No: 37/North Part, admeasuring 74.00 Sq.Yds., in Sy.No: 154, covered under Ward No: 2 and Block No: 10, situated at Sri Sai Reddy Nagar, Macha Bolarum Village, under GHMC Alwal Circle and Mandal, Medchal Malkajgiri District, Telangana State, having acquired through Registered Release Deed bearing Doc. No: 6641 of 2023, dated 30.12.2023, registered before SRO, Vallabhnagar from her father Mr. B. Shivaiah, and intending to avail loan facility from DCB Bank Limited. It is stated that Originally the said Plot was purchased by mother of my Client Mrs. B. Lakshmi, W/o. Mr. B. Shivaiah through the Sale Deed No: 482 of 2013, Dt: 30.01.2013, registered before SRO/Vallabhnagar on her life time from Mrs. Gayatri Chandrasekharan, W/o. Mr. Chandrasekharan, Mrs. B. Lakshmi, W/o. Mr. B. Shivaiah has expired on 07.03.2023, leaving behind her husband Mr. B. Shivaiah and her daughter Mrs. B. Madhavi, W/o. Mr. Yannam Ramesh as her Legal Heir and Successors in-interest. In case if any other Person(s) has any right, title, interest or objection(s) over the above property they may contact the undersigned with relevant documents and objections in writing within Ten days (10 days), otherwise, it will be deemed that there are no other Legal Hers of late Mrs. B. Lakshmi and claim if any made thereafter shall not be entertained and the Bank shall proceed with Mortgage of above property.

Sd/- I. RAVI KUMAR,
Advocate
Plot No: 19, Street No: 2, Janaki Nagar, Old Alwal, Alwal Mandal, Medchal-Malkajgiri District, T.S. Mobile No: 8143362027
Dt: 17-5-24